www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 22 ఫిబ్రవరి 2025
5
చిత్తూరు



'శ్రమకావ్యం' గానానికి ఫిదా

'శ్రమే' జగతికి 'మూలం' : సుద్దాల అశోక్‌తేజ, సిహెచ్ నర్సింగరావు





ప్రజాశక్తి -తిరుపతి సిటీ

సుద్దాల అశోక్‌తేజ రచించి గానం చేసిన 'శ్రమకావ్యం' గానానికి ఆహుతులు 'ఫిదా' అయ్యారు.. శ్రమ జగతికి మూలమని, కష్టానికి తగ్గ విలువ రావాలని వక్తలు శ్రమకావ్యం గాన సభలో ఉద్ఘాటించారు. వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్ తేజచే శ్రమ కావ్యం గానం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సంస్థ కార్యదర్శి మల్లారపు నాగర్జున అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ 2016లో 'శ్రమకావ్యం' రాశానని, దానికి బీజం అంతకు పది సంవత్సరాలు ముందే పుట్టిందన్నారు. తాను ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో భవన నిర్మాణ మేస్త్రి వద్ద అసిస్టెంట్ గా పని చేశానని, శని ఆదివారాల్లో కూలి పనులకు వెళ్లి వచ్చే డబ్బుతో చదువుకున్నానని తెలిపారు. అప్పుడే తనకు శ్రమ గొప్పతనం తెలిసిందని, అప్పట్నుంచి శ్రమజీవులపై పాటలు, కవితలు రాస్తూనే ఉన్నానన్నారు. ప్రేమపై ఇప్పటివరకు సినీ గేయాలలో 10 వేల పాటలు వచ్చి ఉంటాయని, ప్రేమ జీవితంలో ఒక భాగం అని, జీవితంలో గొప్పది శ్రమని అన్నారు. భూమి పుట్టినప్పటినుంచి ఎన్ని చెమట చుక్కలు భూమిపై రాలి ఉంటాయో, వాటన్నిటికీ లెక్కలు కడితే, శ్రమపై ఎన్ని లక్షల కోట్లు పాటలు రావాలనీ అన్నారు. ఆ ఆలోచనే తన కావ్యానికి పునాది వేసిందని తెలిపారు. అనంతరం తన గానం ద్వారా తానే రచించిన శ్రమ కావ్యాన్ని గానం చేసి, ప్రేక్షకులను అలరింపజేశారు, ఆలోచింపజేశారు. మరో ముఖ్య అతిథి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ విశాఖపట్నంలో మొదటిసారిగా శ్రమ కావ్యం గానం ఏర్పాటు చేశామన్నారు. అప్పటినుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు 57 కావ్య గానాలు జరిగాయని తెలిపారు. శ్రమ జగతికి మూలమని, ఇది జగమెరిగిన సత్యం అన్నారు. కానీ మన పాలకులు ఆదాని అంబానీలే మూలం అనేలా వ్యవహరిస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రమజీవులైన కార్మికుల గురించి నేటి పాలకులు మాట్లాడకపోవడాన్ని అందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ ఫిబ్రవరి 21వ తేదీ ప్రపంచ మాతభాష దినోత్సవమే కాదు, 176 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టుల ప్రణాళికలు విడుదలైన రోజు అని గుర్తు చేశారు. కార్మిక వర్గానికి ఆయుధాన్ని అందించిన రోజన్నారు. ఆధ్యాత్మికతను అడ్డం పెట్టుకొని లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకునేందుకే పాలకులు చూస్తున్నారని, అందులో భాగంగానే మూడు రోజుల క్రితం తిరుపతి కేంద్రంగా జరిగిన ఇంటర్నేషనల్ టెంపుల్ అని గుర్తు చేశారు. ఇందులో ఆదాయంపై చర్చ జరిగిందని, ఆధ్యాత్మికతను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు ఎలా దోచి పెట్టాలి అనే తీరున జరిగిందన్నారు. ఇలాంటి తరుణంలో శ్రమను గుర్తిస్తూ సుద్దాల అశోక తేజ రచించిన శ్రమ కావ్య గానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సభాధ్యక్షులు మల్లారపు నాగర్జున మాట్లాడుతూ 58వ శ్రమ కావ్య గానాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. సమాజ పరిణామక్రమాన్ని అణువణువునా అధ్యయనం చేసి సుద్దాల అశోక్ తేజ రచించారన్నారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, సుద్దాల అశోక్ తేజ సతీమణి నిర్మల పాల్గొన్నారు.

అధ్యయనం చేద్దాం.. సమాజాన్ని మార్చుదాం..

రెడ్ బుక్స్ డే' సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 'అధ్యయనం చేద్దాం.. సమాజాన్ని మారుద్దాం..' అని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 21న రెడ్ బుక్స్ డే సందర్భంగా చిత్తూరు సిపిఎం కార్యాలయంలో 'అధ్యయ నం చేద్దాం.. సమాజాన్ని మార్చు దాం..' అనే పుస్తకాల అధ్యయనం కార్యక్రమం శుక్రవారం నిర్వహించా రు. ఈ సందర్భంగా విఐ లెనిన్ రచించిన రాజ్యం- విప్లవం పుస్త కావిష్కరణ చేశారు. ఈ సమావేశం లో వాడ గంగరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు కమ్యూనిజంను చూసి భయపడడం ప్రారంభమైందన్నారు. కమ్యూనిస్టు వ్యతిరేకతకు కాలం చెల్లిందని తెలిపారు. అంతర్జాతీయంగా వామపక్షాల శక్తి రోజు రోజుకూ పెరుగుతోందని, 1848 ఫిబ్రవరి 21న మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా 2020 నుండి ప్రతి సంవత్సరం రెడ్ బుక్స్ డే నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం సిపిఎం ఆధ్వర్యంలో ఒక పుస్తకాన్ని ఎంపిక చేసుకొని ప్రాచుర్యం కల్పించడం అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం లెనిన్ రచించి న రాజ్యం విప్లవం అనే పుస్తకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు అధ్యయనం చేస్తు_న్నా రన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్‌ను ఆ ప్రభుత్వం కొద్ది క్షణాల్లో ఉరి తీయక ముందు భగత్ సింగ్ లెనిన్ రచించిన రాజ్యం విప్లవం పుస్తకాన్ని చదవాలని ఆసక్తి కలిగించిన పుస్తకం అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సారి కార్మిక రాజ్యం ఏర్పాటు చేసిన లెనిన్ రాజ్యం విప్లవం గురించి స్పష్టంగా ఈ పుస్తకంలో రాశారన్నారు. ఇలాంటి రచనలతో చైతన్యమై ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ కమ్యూ నిస్టుల ప్రభావం, కార్మికుల పోరాటాలు పెరుగుతున్నాయన్నారు. ప్రపంచంలో కమ్యూనిజమే లేదని చెప్తున్నా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తుతం ప్రపంచంలో కమ్యూనిస్టులే ప్రధాన శత్రువు అని ప్రకటించారంటే కమ్యూనిస్టుల ప్రభావం ఏంటో అర్థం అవుతుందన్నారు. మనదేశంలో కమ్యూనిస్టులు ప్రభావం తగ్గడంతో మతోన్మాద శక్తులు రెచ్చిపోయి మత ఘర్షణలకు పాల్పడుతూ రాజ్యాధికారం చేపట్టారని తెలిపారు. ఈ ప్రమాదాన్ని ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో ప్రజలు గ్రహించి బిజెపికి మెజార్టీ తగ్గించినా మన రాష్ట్రంలోని టిడిపి వంటి పార్టీలు బిజెపికి తోడుగా నిలబడి అధికారాన్ని ఇచ్చాయన్నారు. గతంలో చంద్రబాబు ఏ ఇజం లేదు టూరిజం తప్ప అని మాట్లాడిన వ్యక్తి నేడు టూరిజం పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. దేశంలో ప్రజలు ముఖ్యంగా యువతరం ఆశలను నెరవేర్చడంలో విఫలమైన మోడీ వారి ఆలోచనలను మతం వైపు మళ్లించి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కుంభమేళా లాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టులకు శక్తి లేదని చెప్తున్న పాలకులు మరి వారి ఉద్యమాలు చేసే సందర్భంగా వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు .అంటే వీరిని చూసి భయపడుతున్నారని అర్థమవు తుందన్నారు. నేడు యువతరం మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, పుచ్చలపల్లి సుందరయ్య, అల్లూరు సీతారామరాజు భగత్ సింగ్ లాంటి అభ్యుదయ పోరాట యోధులు రచించిన పుస్తకాలను అధ్యయనం చేసి పాలకుల మోసాలను ప్రశ్నించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్, గిరిధర్ గుప్తా, బాలసుబ్రమణ్యం, కార్యకర్తలు చిట్టెమ్మ, జయంతి రాజా లక్ష్మయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు



నగరి ఆర్‌డీవోకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

కూలీ రేట్లు పెంచకపోతే ఉద్యమం

సీఐటియు మరమగ్గ కార్మికుల సంక్షేమ సంఘం హెచ్చరిక

ప్రజాశక్తి -విజయపురం నగరి : మరమగ్గ కార్మికులకు కూలీ రేట్లు పెంచకపోతే ఉద్యమం తప్పదని మరమగ్గ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ హెచ్చరించారు. మరమగ్గ కార్మికులతో కలిసి ఆర్డీవో భవానీ శంకరికి శుక్రవారం ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరమగ్గ వస్త్ర పరిశ్రమ అంటే గుర్తొచ్చేది నగరి అని అలాంటి మరమగ్గ రంగాన్ని నమ్ముకున్న నేతన్న మాత్రం సరైన కూలీరేట్లు అందక చతికిలబడుతున్నాడన్నారు. నగరి నియోజక వర్గంలో మాత్రం దాదాపు పదివేల కుటుంబాలు 50 వేల మంది జనాభా నేత వృత్తి మీదే ఆధారపడి జీవిస్తుందన్నారు. విద్యుత్ ఛార్జీలతో పాటు ముడి సరుకులు ధరలు, నిత్యావసర సరుకులు ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగు తున్నా తమకు మాత్రం కూలీ రేట్లు పెంచడంలేదన్నారు. 2012 సంవత్సరం తర్వాత మరమగ్గ కార్మికులకు కూలి రేట్లు పెంచలేదని, ఈ కారణంగా 2022వ సంవత్సరం జూన్ నెలలో సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో మరమగ్గ కార్మికులు అందరూ ఏకతాటిపైకి వచ్చి కూలి రేట్ల పెంపుపై దాదాపు 15 రోజుల పాటు వివిధ రూపాలలో నిరవధిక సమ్మె చేపట్టామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పటి నగరి ఆర్డీవో, తహశీల్దారు కూలీ రేటు పెంపుపై మాస్టర్ వీవర్లతో చర్చించి కూలీ రేట్లు పెంచుతామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించుకున్నామన్నారు. ఆ తర్వాత అధికారులు, మరమగ్గ కార్మికుల మధ్య నాలుగు రౌండ్ల చర్చ జరిగి మీటరుకు రూ.2.50 చొప్పున పెంచుతామని హామీ ఇచ్చారని, జిల్లా లేబర్ అధికారుల మినిట్స్‌లోను ఈ అంశం నమోదు చేశారన్నారు. అయినా కూలి రేట్లు పెంచకపోవడంతో గత ఏడాది మార్చిలో కలెక్టర్‌కు మొరపెట్టుకున్నామని దీనిపై ఆయన స్పందించినా ఎన్నికలు సమీపించడంతో చర్చలకు సమయంలేక కూలీ రేటు పెంపు అంశం మూలన పడిందన్నారు. ఇకనైనా అధికారులు మాస్టర్ వీవర్లతో చర్చించి గతంలో ఇచ్చిన హామీ మేరకు కూలీ పెంచి ఇవ్వాలని కోరారు. కూలీ రేటు పెంపులో ఇంకా నిర్లక్ష్యం వహిస్తే తాము సమ్మెబాట పట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సంఘం కోశాధికారి. షణ్ముగం, సభ్యులు గణపతి, మైలుస్వామి పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 2025 -26 విద్యా సంవత్సరానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చిత్తూరు జిల్లా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల సమన్వయ అధికారి ఎం ఈ. గీత తెలిపారు. శుక్రవారం చిత్తూరు డిసిఒ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు 2025- 26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ తరగతులు కోసం అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందుకోసం మార్చి ఏడవ తేదీ నుండి 6 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి 10 రోజుల్లో విడుదలైన పరీక్షల ఫలితాలు వెలువరిస్తామన్నారు. ఈ మేరకు అర్హులైన విద్యార్థులు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసిఒ గీత కోరారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. శుక్రవారం చిత్తూరులో ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. వివిధ ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సాయం చేయాల్సిందిగా నియోజకవర్గంలోని పలువురు బాధితులు ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందించారు. ఈ పత్రాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపగా అక్కడి నుంచి నిధులు మంజూరు చేశారు. చిత్తూరుకు చెందిన పి.శశికళ, ఆర్ రమాదేవికి, కెఎం మహమ్మద్ ఆసన్ జునైత్‌కు, ఎస్. అలీజాకు చెక్కులు అందించారు. చిత్తూరు రూరల్ మండలం ఎం. వెంకటేశులుకు, టి.మోహన్ నాయుడు కు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుణశేఖర్‌రెడ్డి



ప్రజాశక్తి -విజయపురం: వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కళియంబాకానికి బి చెందిన గుణశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర పదవి వరించడంతో శుక్రవారం మాజీ మంత్రి రోజాకు ఆమె స్వగృహం లో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలపై పోరాడుతామన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- రీ సర్వే అర్జీల పరిష్కారం అర్థవంతంగా ఉండాలి
- ఆర్‌డివో శ్రీనివాసులు

ప్రజాశక్తి - యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు , రీ సర్వేలో అందిన అర్జీల పరిష్కారంలో నాణ్యతతో పాటు అర్థవంతంగా ఉండాలని ఆర్డిఓ శ్రీనివాసులు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో చేపడుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలానికి ఓ గ్రామం చొప్పున చేపడుతున్న సర్వేలో రైతుల సమక్షంలోని భూములను రీ సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా రీ సర్వే చేపట్టాలని సూచించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో రీ సర్వే అర్జీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 900 పైగా రీ సర్వే ,రెవెన్యూ సదస్సు లు అర్జీలు అందాయి. రీ సర్వేయర్ జిల్లా పరిష్కారంలో చాలా వెనుకబడి ఉన్నారని, ఇకపై ఇలాగే కొనసాగితే కుదరదని, ఇప్పటివరకు ఎన్ని అర్జీల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సులు అర్జీల పరిష్కారంలో 'చేస్తాం. చూస్తామంటే...' కుదరదు ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో రైతుల పొలాల వద్దకు వెళ్లి పరిశీలించి అర్జీ దారుల దగ్గర నుండి వారి నుండి భూమి సమస్య పరిష్కరించినట్లు స్టేట్మెంట్ విధిగా తీసు కోవాలన్నారు. మండలంలో అధికంగా జాయింట్ ఎల్‌పిఎం ఉన్నాయని, వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీకి ఇచ్చిన ఎండార్స్మెంట్లను అర్జీలు పరిష్కానికి తీసుకుంటున్న చర్యలు ఫైల్స్ పెండెన్సీ, ముటేషన్ల, వచ్చిన దరఖాస్తులన్నీ ఎక్కువగా



నోషనల్ ఖాతాలో ఉన్నాయని వీటికి సంబంధించి పూర్తి నివేదిక వారంలోపు పై అధికారులకు నివేదిక అందించాలన్నారు. గ్రామాల్లో రీ సర్వేలో వచ్చిన అర్జీలు పరిష్కారంలో ఏదో ఒకటి ఎండార్స్మెంట్ ఇవ్వకుండా రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విలేజ్ సర్వేయర్ , విఆర్వోలు ఇచ్చే ఎండార్స్మెంట్లో నాణ్యతతో పాటు అర్థవంతంగా ఉండాలని, రీఓపెనింగ్ అవకాశం లేకుండా అర్జీదారునికి సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని ఆ దిశగా పనిచేయాలని ఆదేశించారు. రీ సర్వే అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రీ సర్వే అర్జీలపై వీఆర్వోలు విలేజ్ సర్వేయర్స్, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహశీల్దారు పార్థసారథి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, మండల సర్వేయర్, విలేజ్ రెవెన్యూ అధికారులు, విలేజ్ రెవెన్యూ సర్వేయర్స్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సిలకు ఉపాధి అవకాశాలు

ఏపీ మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్



మాట్లాడుతున్న ఏపీ మాల వెల్ఫేర్ కో ఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయకుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఎస్ సి కార్పొరేషన్ బలోపేతం చేసి ఎస్ సి ల ను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర మాల వెల్ఫేర్ కో అపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక టిటిడిసి (డీఆర్డీఏ) సమావేశం హాలులో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యు.చిన్నయ్య, డైరెక్టర్లు బాబు, కుమారి, పి యుగంధర్ లతో కలసి ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా మాల అభి వృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్ బలోపేతం చేసి ఎస్‌సి లను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ మన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మాల వెల్ఫేర్ కో అపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఏర్పాటు చేశారని, ఎస్సీ కార్పొరేషన్ బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీలకు గతం కన్నా మిన్నగా మెరుగైన అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్పొరేషన్ కార్యాలయాల్లో ఎస్సీలకు అందిస్తున్న పథకాలు,సేవలపై సమీక్షా సమావేశాలు చేపట్టామని, గత ఐదు సంవత్సరాల పరిపాలనలో ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వవలసిన ఎలాంటి లబ్ధి జరగలేదన్నారు. గత ఐదు సంవత్సరంలో ఎస్సీ కార్పొరేష ను పూర్తి నిర్వీర్యం అయ్యిందని ఈ పరిస్థితిల్లో అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నామన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా ఎస్సీ నాయకులు పెద్దలు,యువత తో సమీక్షలు నిర్వహించి పెద్దలు యువత ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రికి, మంత్రికి నివేదికలు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరు రూపొందించిన విజన్ డాక్యుమెంట్ , 2047 లో భాగంగా ఎస్సీ కుటుంబాల నుంచి పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తామన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వారికి ఆసక్తి ఉన్న రంగంలో వారిని తీర్చిదిద్ది పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు తగిన ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు ఎస్ సి కార్పొరేషన్ నిర్వీరం చేసిందని తెలిపారు. ఎస్సీలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివి అండ్‌యంసి సభ్యులు రాజ్ కుమార్, మునస్వామి, రవి, ధనశేఖర్, వరలక్ష్మి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పవర్ సర్దుపోటు.. చితికిపోతున్న చిరు వ్యాపారులు

• అదనపు భారంగా ట్రూఅప్ ఛార్జీలు • వ్యాపారాలు సాగించలేమని గగ్గోలు

ప్రజాశక్తి- వెదురుకుప్పం:

'వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల పై భారం మోపింది.. మేము అధికారం లోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం..' అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు కూడా కాకముందే ప్రజలపై విద్యుత్ ఛార్జీల (ట్రె అప్ ఛార్జీలు) భారం మోపింది. అసలే వ్యాపారం ముందుకు సాగక కుంటు పడుతున్న చిరు వ్యాపారు లు ఈ అధనపు ఛార్జీల భారంతో చితికిపోతు న్నామని బతుకు ప్రశ్నార్థకం గా మారుతోందని చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. తమకు ఈ ట్రూ అప్ ఛార్జీల భారం వెంటనే తగ్గించి తమను ఆర్థిక దుస్థితి నుండి రక్షించాలని పలువురు చిరు వ్యాపారులు కోరు కుంటున్నారు... వారి మాటల్లోనే..



చికెన్ వ్యాపారి తులసి దాముకు చెందిన ఈ నెల బిల్లు

భారంగా మారుతోంది..



నేను పెద్ద పోటు చేను గ్రామం నుండి రోజూ పచ్చికా పల్లం పండ్లు, పూల దుకాణం వద్దకు వస్తాను. పండ్లు, పూలు అమ్ముతాను..రోజుకు 500 రూపాయలు వ్యాపారం జరుగుతోంది. నెలకు 15 వేలు ఆదాయం వస్తుంది. మా ఊరు నుండి దుకాణం ఒక కిలో మీటరు దూరంలో వుంది. ఆటోలో రోజూ రాను రూ.20, పోను రూ.20 కలిపి రూ.40 రూపాయలు ఖర్చవుతోంది. ఆటో ఛార్జీలకు కనీసం రూ.1200 అవుతుంది. అద్దె గది కావడంతో నెల కు రూ. 3 చెల్లించాల్సి వుంది. అన్ని పోను రూ.1200లు మిగులుతుంది. కనీసం ఈ ఆదాయం అయినా వస్తోంది కదా అనుకుంటే మూడు నెలలుగా కరెంటు ఛార్జీలు కూడా పెరిగాయి.. ఇది మాకు గుది బండగా మారింది. విద్యుత్ ఛార్జీలు గత నెల నుండి రూ.250కు పైగా వచ్చింది. ఈ నెల రూ.275 వచ్చింది. డిసెంబరుకు ముందు రూ.175 నుండి 180 రూపాయలు వరకు వచ్చేది. అయితే ఇది సుమారు వంద రూపాయలు వరకు పెరిగింది. ఇది వేసవి కాలం వచ్చే ఇంకా 500 వరకు చేరే అవకాశం వుంది. అంతంత ఆదాయం వచ్చే మేము పెరిగిన విద్యుత్ ఛార్జీలు (ట్రూ అప్ ఛార్జీల) బ . ా ం ం కట్టలేకపోతున్నాం.. వెంటనే ప్రభుత్వం ఆలోచించి చిరు వ్యాపారులైన తమపై విద్యుత్ సర్దుపోటు భారం తగ్గించాలి..

- నీరజ, పండ్ల, పూల వ్యాపారి, పచ్చికాపల్లం.

యూనిట్లు తక్కువ.. ఛార్జీ ఎక్కువ



నేను పచ్చికాపల్లంలోనే సొంత ఇంటి గదిలోనే చికెన్ వ్యాపారం నడుపుకుంటున్నాను. రోజుకు వెయ్యి రూపాయలు వరకు ఆదాయం వస్తుంది. రోజూ కోళ్లను శుభ్రం చేసేందుకు, వాటి నిర్వహణ ఖర్చులకు రోజుకు 500 రూపాయలు అవుతుంది. నెలకు రూ.30 వేలు ఆదాయం వచ్చినా కోళ్లను శుభ్రం చేసేందుకు, నిర్వహణ ఖర్చు నెలకు 15 వేలు దాకా అవుతోంది. దీనికి తోడు విద్యుత్ ఛార్జీలు భారీగా పెరిగింది. ఈ నెల 26 యూనిట్లకు రూ.1057 రూపాయలు ఛార్జీ వచ్చింది. తకు వచ్చే నెల ఆదాయం 15 వేలులో రూ.1100 లకు పైగా విద్యుత్ బిల్లులు చెల్లించగా పోను నెలకు రూ.14 వేలు దాకా మిగులు తుంది. గత నెలలోనూ భారీగా బిల్లు వచ్చింది. డిసెంబరు నెలలో బిల్లు రూ. 26 వేలు దాకా వచ్చింది. అధికారులను ఇదేమిటని ప్రశ్నిస్తే అది సాంకేతిక సమస్య.. పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ బిల్లు ఎంత చెల్లించాలో చెప్ప లేదు.. ఇంతవరకు ఆ నెల బిల్లు చెల్లించలేదు. అంతలోపే రూ.500. 600 వచ్చే బిల్లు ఒకే సారి వెయ్యికి పైగా వచ్చింది. దీన్ని ఎలా భరించాలో అర్థం కావడం లేదు. అసలే కోళ్ల వ్యాపారం కుంటుపడిన ఈ సమయంలో సర్దుపోటు ఛార్జీ భారంగా మారింది. వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ విద్యుత్ సర్దుబాటు ఛార్జీ తగ్గించాలి..

- కొత్తపల్లి తులసి దాము, చికెన్ సెంటర్, పచ్చికాపల్లం.

విద్యుత్ వడ్డన ఉపసంహరించాలి



2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎపిఇఆర్‌సి ప్రకటించిన విద్యుత్ టారిఫ్(ఛార్జీలు) చిరు వ్యాపారులపై 'ట్మెమ్ ఆఫ్ డే' పేరిట అదనపు భారం వేయడం దారుణం. వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడం, రిలయన్స్, క్రోమా, డి మార్ట్ తదితర భారీ మాల్స్‌తో ఇప్పటికే చిల్లర వ్యాపారం తీవ్రంగా దెబ్బ తిందని, ఇప్పుడు ట్మెమ్ ఆఫ్ డే (టిఒడి) పేరిట సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు యూనిట్‌కు 50 పైసల నుండి రూపాయి వరకు అదనపు ఛార్జీ విధించడం దారుణం. ఆ భారం చిల్లర దుకాణాల కొనుగోలుదార్లపైనే పడుతుంది. కోవిడ్ అనంతరం వ్యాపారాలు పుంజుకోక, మరోవైపు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న చిరువ్యాపారుల సంక్షేమానికి రక్షణ చర్యలు చేపట్టడం మాని ఇలా కరెంటు చార్జీలు పెంచడం ప్రభుత్వానికి తగదు. గంట గంటకూ రేటు మార్చడం కోసం వాడకాన్ని లెక్క గట్టడానికి స్మార్ట్ మీటర్ ఉంటేనే సాధ్య మవుతుందని, వాటిని ఏర్పాటు చేయడం సమంజసం కాదు. టిఒడి పేరిట విద్యుత్ ఛార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి..దొంగదెబ్బ తీసే ఇటువంటి భారాలను ప్రజలు వ్యతిరేకించాలి.. నిరసనలు తెలపాలి..

- వాడ గంగరాజు, సిపిఎం చిత్తూరు జిల్లా కన్వీనర్ .


చికెన్ బిర్యానీ వడ్డిస్తున్న టిడిపి నాయకులు

చికెన్‌తో ప్రమాదం లేదు..

టిడిపి నాయకులు గుంటూరు మురళి నాయుడు

ప్రజాశక్తి-పూతలపట్టు: 'చికెన్‌తో ఎలాంటి ప్రమాదం లేదు.. చికెన్ తినడం వల్ల అనారోగ్యం పాలవుతారన్న అపోహలను ప్రజలు వీడాలని టిడిపి నాయకులు గుంటూరు మురళి నాయుడు అన్నారు. పూతలపట్టు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిటి బిటిప (బ్రీడర్స్) వారి ఆధ్వర్యంలో చికెన్ మేళా నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా చికెన్ బిర్యాని పంపిణీ చేశారు. ప్రజలు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనే స్వయంగా ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న దృశ్యం

జోరుగా పారిశుధ్యం పనులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని బొమ్మయ్యపల్లి పంచాయతీ డంపింగ్ యార్డ్ వద్ద 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం పారిశుధ్య పనులు స్థానిక సర్పంచ్ చొక్కా గోవిందయ్య, స్థానికులతో కలిసి చేపట్టారు. జెసిబి యంత్రం సహాయంతో డంపింగ్ యార్డ్ చుట్టూ పెరిగినపిచ్చి మొక్కలను తొలగించారు. మండలంలోని అభివృద్ధి లో పంచాయతీని ముందు వరుసలో నిలబెట్టడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బాబులి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ డైరీ బాగుంది: కమిషనర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: టౌన్ ప్లానింగ్ డైరీ బాగుందని చిత్తూరు నగరపాలక కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ రూపొందించిన నూతన సంవత్సరం డైరీ లో ఉపయోగకరమైన వివరాలున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నూతన డైరీలను ముద్రించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రస్తుతం ముద్రించిన డైరీలో టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఉపయోగపడే సమాచారం ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ శుభప్రద, బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ బాలాజీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి: కలెక్టర్

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బంగారుపాలెం సచివాలయంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధులు చేపట్టేటప్పుడు సమయపాలన పాటించడం లేదన్నారు. సచివాలయ తనిఖీలో ఇద్దరు మాత్రమే విధుల్లో ఉన్నారని మిగతా సిబ్బంది అందుబాటులో లేకుండా ఉండడం పై ఆగ్రహ వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ సచివాలయ సిబ్బంది మాజీ సర్పంచి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : రైతు పంట సమస్యల పరిష్కారం కోసం వెంటనే ఎన్‌పిఎస్ ఎస్ యాప్ ను ఇన్‌స్టాల్ చేసి దాని ద్వారా మీ సందేహాలు వెంటనే తెలిపితే పరిష్కారమవుతాయని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ విజయ శంకర రెడ్డి రైతుకు తెలిపేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారును కోరారు. అనంతరం బైరెడ్డిపల్లి మండలంలో లక్కనపల్లి, బేలుపల్లి రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్న ఏపీఎఫ్ఆర్ రైతు విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి , రైతు సేవా కేంద్రాల ఇంఛార్జులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి -రొంపిచర్ల: రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బీసీ కార్పొరేషన్ రుణాలకు బ్యాంకు అధికారులతో కలిసి ఎండిఓ మధుసూదన్ రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. రొంపిచర్ల మండలం పరిధిలో మొత్తం 42 యూనిట్లకు గాను 316 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా, 189 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల విద్యారత సర్టిఫికెట్లు, వారి వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ భువనేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రాయితీపై కవర్లు

ఉద్యాన అధికారి సంతోషి కుమారి

ప్రజాశక్తి -సోమల: మండలంలోని మామిడి రైతులకు అవసరమైన వారికి మామిడికాయలకు తొడిగే కవర్లను 50 శాతం రాయితీతో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అవసరమైన వారు ఉద్యాన శాఖ అధికారికి ఫోన్ ద్వారా సంప్రదించి పొందవచ్చునని ఉద్యాన అధికారిణి సంతోషి కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ ఒక్కో మామిడి రైతుకు 6000 కవర్లు రాయితీపై ఇస్తామని ప్రస్తుతం సూరయ్య గారి పల్లె సచివాలయంలో సిద్ధంగా ఉన్నాయని అవసరమైన రైతులు తమ వెంట ఒరిజినల్ పాస్ బుక్కు, ఆధార్ జిరాక్స్, పాసుబుక్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలంలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పులిచెర్ల, రొంపిచర్ల, సదుం మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా ఐసిడిఎస్ పీడీ వెంకటేశ్వరి విచ్చేశారు. అంగన్‌వాడీలు నిర్వహించిన ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు తిలకించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పులిచెర్ల అంగన్వాడి కార్యకర్తల జట్టును అభినందించారు.

మహిళా భద్రతే ధ్యేయం

ప్రజాశక్తి -గుడిపాల: మహిళల భద్రతతో పాటు వారి ఆత్మరక్షణ కొరకు నిరంతరం పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ సిఐ శ్రీధర్ నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహం, లక్ష్మీ నరసింహ ఫార్మసీ కాలేజీలలో గుడిపాల ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో 'మహిళా భద్రత –ఆత్మ రక్షణ కోసం నిరంతరం మీకోసం'అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండలంలోని అక్కనగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆర్. గంగాధరం ఆధ్వర్యంలో పిల్లలకు గేయాలు, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు, పిల్లలు కలిసి గిడుగు రామ్మూర్తి కి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సరిత ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలం లోని డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా అన్నపూర్ణ శారద అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ భీమ మోహన్ రావు, డాక్టర్ భరణినాథ్ రెడ్డి, ఐక్యూఏసీ డాక్టర్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


డైట్‌లో అలరిస్తున్న వివిధ వేషధారణల ప్రదర్శన

కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్లో అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రాజు ప్రసంగించారు. అనంతరం పలువురు కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ మాతృభాష విశిష్టతను కొనియాడారు. అనంతరం మాతృభాషపై ఛాత్రోపాధ్యాయులు నిర్వహించిన నాటికలు, నృత్యాలు, ఏకపాత్రాభినయం.. చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంగల్‌రాజు, మస్తాన్ రఫీ. వెంకటరమణ, నాగరాజనాయక్ శ్రీనివాసులు దేవప్రసాద్. అనిత, పలువురు ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

కుప్పం టౌన్: మాతృభాష మనుగడను రక్షించుకోవాల్సిన బాధ్యత నేటితరం విద్యార్థులపై ఉందని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ చంద్రబాబు తెలిపారు. శనివారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: ప్రపంచంలో ఏ భాషకు లేని సొబగు, ఒక్క తెలుగు భాషకు మాత్రమే ఉందని, చిత్తూరు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి మద్దిపట్ల వెంకటరమణ అభివర్ణించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా, చిత్తూరు పీసీఆర్ హైస్కూల్లో, విద్యార్థులకు తెలుగు భాష లో పలు పోటీలు నిర్వహించి, బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కు చెందిన తెలుగు సాహితీ సంస్కృతి సమితి అధ్యక్షులు పైనేని తులసీనాథం నాయుడు, వారి సంస్థ తరఫున విద్యార్థులకు, 5000 నీతి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మద్దిపట్ల వెంకటరమణ మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచంలో ఆంగ్ల మాధ్యమం ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురావడానికి, తమ సంస్థ తరఫున అనేక కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం తీసుకు వస్తున్నా మని, తెలుగు సాహితీ సంస్కృతి సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు తెలిపారు. పలు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ కార్యదర్శి పుష్ప, కోశాధికారి మురళి, ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ ప్రకాష్ నాయుడు, హెచ్ఎం పూర్ణిమ, రెడ్ క్రాస్ కార్యదర్శి సహదేవ నాయుడు, గిరిధరన్, విమల, రవీంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయపురం (నగరి): వ్రాత ఉనికిని తెలిపే, విశాలమైన తొలుదేవి తెలుగు సంస్కృతులే అని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వేణుగోపాల్ అన్నారు. శనివారం కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం భాస్కర రావు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ సి చిన్న పాపమ్మ, తమిళ విభాగం అధ్యాపకులు ఎస్ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమల: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని సోమల మండలం నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష బోధకులు శ్రీదేవి, కమలమ్మ పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించడం బాధ్యత: డిఎస్పి

ప్రజాశక్తి -కార్వేటినగరం: రోడ్డు భద్రతా నియమాలను పాటించడం పౌరులందరి బాధ్యత అని నగరి డిఎస్పి సయ్యద్ మహ్మద్ అజీజ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత పై అవగాహన చాలా ముఖ్యమన్నారు. రోడ్డు భద్రత నియమాలు తెలుసుకోవడం , పాటించడం పౌరులందరి బాధ్యత అన్నారు. విద్యార్థులు మత్తు పానీయాల జోలికి పోకుండా సహపాటి విద్యార్థులకు కూడా అవగాహన కల్పించడం మన బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలలో భాగంగా హెల్మెట్, సీటు బెల్టులను ధరించడం ద్వారా ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. హెల్మెట్ వాడని వారు ప్రమాదాల్లో 80 శాతం మంది మృత్యువాత పడుతున్నారని, ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవడం తప్పనిసరి అన్నారు. ఈ క్రమంలో భాగంగా రోడ్డు భద్రత కు సంబంధించిన పోస్టరును తయారు చేసిన విద్యార్థి భానుప్రకాష్ ను డీఎస్పీ అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి మాట్లాడు తూ అతి చిన్నవయస్సులో డీఎస్పి సయ్యద్ మహ్మద్ అజీజ్ విద్యార్థులందరికీ స్ఫూర్తి దాయక మన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ బాలసుబ్రమణ్యం ఆచారి. లతా సుబ్బారావు, అధికారి ధనంజయరెడ్డి అధ్యాపకులు రఘురాం. హరిబాబు, కార్తీక్,జ్యోగిప్రసాద్, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



అందరి వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు


మామిడి పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి

మామిడి కవర్లతో అధిక దిగుబడి

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి -బంగారు పాళ్యం: మామిడి కవర్లతో అధిక దిగుబడని సాధించ వచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోవర్దనగిరి, తగ్గువారిపల్లి గ్రామాల్లోని మామిడి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తెగుళ్ల సోకినప్పుడు ఉద్యానవన శాఖ అధికారులకు తెలిపి దానికి సరిపడ క్రిమిసంహారక మందులను వాడాలని రాష్ట్ర ప్రభుత్వం మామిడి దిగుబడి అధికంగా సాధించేందుకు మామిడి కవర్లను 50 శాతం రాయితీతో అందిస్తుందని అవసరమైన రైతులు దీన్ని వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సాగరిక, పలువురు రైతులు పాల్గొన్నారు.

కవలల ప్రత్యేక వేడుక

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: సంసిధ్ క్యాంఫర్డ్ మూడు క్యాంపస్‌ల నుండి 24 జంటల కవలలను ఒకచోట చేర్చడం ఈ వేడుక ప్రత్యేకత, ఈ ఈవెంట్‌లో పాల్గొన్న వారందరికీ మరపురాని అనుభూతిని కలిగించింది. మూడు క్యాంపస్‌ల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రతి శనివారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డేలో భాగంగా ఈ శనివారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం లక్ష్మీ నగర్ కాలనీలోని ప్రజా దర్బార్‌లో అందుబాటులో ఉంటారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా సమస్యలను వినతులు రూపంలో స్వీకరిస్తారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు, ఇతర సరైన పత్రాలతో ఎమ్మెల్యే వారిని కలిసి సమస్యను వివరించవచ్చు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

శంకర్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: మండలంలోని సిద్దేశ్వరకొండకు చెందిన సీనియర్ టిడిపి నేత శంకర్ రెడ్డి గురువారం మరణించారు. ఈ నేపథ్యంలో శంకర్ రెడ్డి మృత దేహానికి శుక్రవారం జిల్లా టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి కృష్ణమ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్, తో పాటు పలువురు టిడిపి నేతలు హరీష్ యాదవ్, బాలచంద్రా రెడ్డి, తులసి రెడ్డి, దేవరాజులు, సతీష్ , సగికుమార్, వారి కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు కాకవేడు చెరువుకు వేలం

ప్రజాశక్తి -విజయపురం నగరి : కాకవేడు వార్డు సచివాయలంలో శనివారం కాకవేడు చెరువుకు సంబంధిత చేపల పట్టుకునే హక్కులకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు క్రిష్ణాపురం ప్రాజెక్టు మత్స్య అభివృద్ధి అధికారి రామ్‌మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1434 ఫసలీ మేరకు లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ వేలంలో పాల్గొనాలన్నారు.

24న రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి -పలమనేరు : చిత్తూరు జిల్లా పలమనేరు పురపాలక సంఘం పరిధిలో బిసి, ఇబీసీ ఆర్య వైశ్య, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి సబ్సిడి రుణాలు మంజూరు కోసం ధరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 24వ తేదీ ఉదయం 10.30 గంటల కు పలమనేరు పురపాలక సంఘ కార్యాలయంలో ఇంటర్వ్యూకు తప్పక హాజరు కావాలని, ఇంటర్వ్యూ సందర్భంలో బ్యాంకు మేనేజర్లు అర్జీధారుల సర్టిఫికెట్ ల పరిశీలన చేస్తారని మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు. హాజరు అయ్యే సమయంలో తమ వెంట ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కారు, బ్యాంక్ పాస్ బుక్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో మొదలగు ఒరిజినల్ డాక్యుమెంట్లు, ఆనలైన్ అప్లికేషన్ తో పాటు రెండు జిరాక్స్ సెట్లతో హాజరు కావాలని సూచించారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండలంలో ఈనెల 24వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు బీసీ, ఈ బీసీ, రెడ్డి, కమ్మ తదితర కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి సర్టిఫికెట్లు తీసుకోవాలని పేర్కొన్నారు.

క్రమ శిక్షణ విద్యతో ఉన్నత శిఖరాలు

- కళాశాల భవన దాత ప్రతాప్ చంద్ర రెడ్డి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని కళాశాల భవన నిర్మాణ దాత ప్రతాప్ చంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవం ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాఠి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మధ్యస్థ విద్యఅని, ఇక్కడ విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ లో విద్యపై శ్రద్ధ కనపరచాలని చెడు వ్యసనాలకు బానిస కాకూడదన్నారు అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి డాక్టర్ సురేష్, పద్మనాభ రెడ్డి అధ్యాపకులు గిరిబాబు ,రేవతి ,హసీనా, మురళి, శ్రీనివాసులు ,చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న అతిథులు

విపత్తుల నుండి రక్షించడం ఎన్‌సిసిలో భాగమే

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : ప్రజలను విపత్తుల నుండి రక్షించడం ఎన్‌సిసి లో భాగమని ద్రావిడ విశ్వవిద్యాలయ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ ఆచార్య ఆర్. యశోద తెలిపారు. శుక్రవారం విశ్వవిద్యాలయావరణలో సత్య సాయి సేవా సంస్థ సహకారంతో విద్యార్థులకు విపత్తుల నుండి పరిరక్షించుకునే పద్ధతులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం దొరస్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల అనుకోని విపత్తులు సంభవించే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితులలో తమని తాము రక్షించుకుంటూ, పక్క వారిని సైతం రక్షించడానికి యువత ముందుకు రావాలని సూచించారు. ఇలాంటి పరిస్థితులలో తమను రక్షించుకుంటూ, పక్కవారిని రక్షించడానికి ఎన్ సి సి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని విపత్తుల నుండి బయటపడాలని పిలుపు నిచ్చారు. అనంతరం సత్య సాయి సేవా సంస్థ వారు విపత్తుల నుండి రక్షించబడే పద్ధతులను కళ్లకు కట్టేట్టు ప్రదర్శన ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్సు ఆచార్య కె. శ్యామల, ప్రోగ్రామింగు ఆఫీసర్సు డా. తోట వెంకటస్వామి, డా. ఎమ్. హరికృష్ణ, డా. బి. శ్రీనివాస్, డా. టి. శోభారాణి, డా. జి. శైలమ్మ , ఇతర అధ్యాపకులు, సత్యసాయి సేవా సంస్థ సభ్యులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా అపోలో మెడికల్ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: స్థానిక అపోలో మెడికల్ కాజేజీ గ్రాడ్యుయేషన్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అపోలో మెడికల్ కాలేజ్ 2016లో స్థాపించామని, నేటికి నాలుగో ఎంబిబిఎస్ బ్యాచ్ 116 మంది వైద్య విద్యార్థులు వారి ఎంబిబిఎస్‌ను పూర్తి చేశారని వారు దేశం గర్వించేలా వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్య అతిథి డాక్టర్ పూర్ణిమ బలిగా, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ ఎస్‌జిటి యూనివర్సిటీ గురుగావ్ విచ్చేశారు. డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసిం చడం ఎంతో అదృష్టమని, ప్రజాసేవ, ప్రజారోగ్యంపై ప్రాముఖ్యతను ఉంచాలని పేర్కొన్నారు. డాక్టర్ బోయ విజయలక్ష్మి ఓవరాల్ టాపర్‌గా నిలిచి డాక్టర్ ప్రతాప్ శ్రీ రెడ్డి అవార్డును దక్కించుకుంది. 22 సబ్జెక్ట్ పేపర్లకు 116 మంది వైద్య విద్యార్థులకు జ్ఞాపికను, మెడల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వినోద్ బట్, ఉపకులపతి అపోలో విశ్వవిద్యాలయం, అపోలో నాలెడ్జ్ సీఈవో శివరామకృష్ణన్, నరేష్ కుమార్ రెడ్డి, అపోలో మెడికల్ కాలేజ్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జోసెఫ్ అగస్టీన్, మెడికల్ సూపరింటెండెంటు డాక్టర్ రంగనాథ్, వివిధ డిపార్ట్మెంట్ల హెచ్ ఓడిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి పిల్లల కృషికి సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులు గురువులకు వారి వందనాలను తెలిపారు. చివరిగా (ప్రమాణం) వైద్య విద్యార్థులందరూ చేశారు.


అపోలో కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మెడికల్ విద్యార్థులు

ముస్లింలకు రూ. 45 కోట్ల విడుదల అభినందనీయం

నియోజవర్గ టిడిపి ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: కూటమి ప్రభుత్వం ద్వారా ముస్లిం మైనార్టీలకు రూ.45 కోట్లు నిధులు విడుదల చేయడంపై నియోజకవర్గ టిడిపి ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ హర్షం వ్యక్తం చేశారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ ఆవలకొండ గ్రామంలో పలువురు ముస్లింలతో కలిసి టిడిపి నేత నియాజ్ అలి స్వీట్లు పంచి ఒకరు కొకరు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మసీదులో పనిచేసే ఇమామ్, మౌజన్లకు గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు, మసీదులో నిర్వహణ నిధులు కలిపి రూ.45 కోట్లు మంజూరు చేయడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి అతేహర్ అలీ, టిడిపి ముస్లిం నేతలు ముర్తూజా, అలీ అబ్బాస్, ఫెరోజ్ అలీ, జోహార్, మెహిది , మహమ్మద్, ఇంతూ పాల్గొన్నారు.


ఆవలకొండలో ముస్లింలతో కలిసి సంబరాల్లో పాల్గొన్న టిడిపి నేత నియాజ్ అలి

నవోదయంతో నవసమాజం

ప్రజాశక్తి - విజయపురం (నగరి) 'నవోద యం 2.0' సారా రహిత నవసమాజానికి నాంది పలుకుతుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అడవికొత్తూరు గ్రామంలో నాటు సారా తయారీ, అమ్మకాలు, తాగుట వల్ల కలిగే అనర్థాలు గురించి అవగాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు నాటుసారా తాగి ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారన్నారు. యువకులు మత్తుకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే నాటుసారాను రూపు మాపేందుకు నవోదయం పథకం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా డీపీఈవో చిత్తూరు వారి ఆదేశాలు మేరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో చదువుకున్న యువత సారా అరికట్టడానికి నడుంబిగించాలని, బాధ్యత తీసుకోవాలని అన్నారు. నాటు సారాయి తయారీ, అమ్మకాలు గురించి టోల్ ఫ్రీ నెంబర్ 14405 కుగానీ 9440902549 నెంబర్‌కి గానీ తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

నారా లోకేష్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - కార్వేటి నగరం : విద్యాశాఖ ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ మంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి ఇమామ్, మౌజన్ గౌరవ వేతనం విడుదల చేసిన సందర్భంగా చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందాని కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం మైనారిటీలకు ఎనలేని అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు.

క్రైం న్యూస్

బైక్ డివైడర్‌ను ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి- తవణంపల్లి: తిరుపతికి చెందిన నిందితుడు వినయ్, బెంగళూరు వైపు బైకును అతి వేగంగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతున్నాడు. మృతుడు ఎల్. కిరణ్ కుమార్ (11) మధ్యలో కూర్చున్నాడు. ఫిర్యాదుదారు వెనుక ఉన్నాడు. వినయ్ నియంత్రణ కోల్పోయాడు. దీనివల్ల స్కూటర్ స్కిడ్ అయి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. ముగ్గురూ కిందపడి గాయపడ్డారు. కిరణ్ కుమార్ తలకు తీవ్ర గాయాలయి, చేయి విరిగింది, వినయ్, ఫిర్యాదు దారునికి అనేక గాయాలు అయ్యాయి. వారిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కిరణ్ కుమార్ మరణించాడు. మృతుడి తల్లి నిరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ చిరంజీవి కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్తి తగాదాలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- గుడిపాల: మండలం, చింతగుంటూరు గ్రామంలో శుక్రవారం ఆస్తి తగాదాలు జర గడంతో కస్తూరి (53), గోపి (55), విజయప్రసాద్(62) లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

మద్యం స్వాధీనం : ఒకరు అరెస్టు

ప్రజాశక్తి -గుడిపాల: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు గుడిపాల ఎస్సై రామమోహన్ శుక్ర వారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు గుడిపాల మండలంలోని పానాటూరులో తిరుమలరెడ్డి అనే వ్యక్తి చిల్లర దుకాణం నడుపుతున్నాడు. మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దుకాణాన్ని తనిఖీ చేయగా అక్రమంగా ఉన్న 10 మద్యం బాటిళ్ల స్వాదీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు సీఐ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని తుంబకుప్ప గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి కుమారుడు మునిరత్నం రెడ్డి ఇంటిలో 30 క్వార్టర్ బాటిళ్లను పెట్టుకొని అమ్ముతుండగా తనిఖీ చేసి అతనిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుపుతున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గోసాల కురపల్లిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి :చౌడేపల్లి : చౌడేపల్లి పరిధిలోని గోసాల కురుపల్లిలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు వేలూరు సిఎంసి వైద్య బృందం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటిని పరిశీలించి, వైద్య సేవలు అందించారు. దీర్ఘకాలిక వ్యాధులైన బిపి, మధుమేహం అసంక్రమిత వ్యాధుల గురించి వివరించి వాటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. అంటువ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల వైద్యాధికారి పవన్ కుమార్ సిఎంసి వైద్య సిబ్బంది స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన పశువుల పబ్బం

ప్రజాశక్తి - చౌడేపల్లి: మండలంలోని 12 గ్రామాలకు సంబంధించిన ఆవుల పబ్బం శుక్రవారంతో ముగిసింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో కాటమరాజు ఆలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో కాటమ రాజును ఊరేగించి విశేష పూజలు నిర్వహించారు. సంక్రాంతిని తలపించేలా పశువులను అందంగా అలంకరించి ఊరేగించారు. గుంటపరికిదొన, గడ్డం వారి పల్లి పంచాయతీలకు చెందిన ప్రజలు పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలు విడిచి బయట ప్రాంతాలకు వెళ్లి వచ్చిన వారితో పల్లెలన్నీ నిండుగా కనిపించాయి. చాందిని బండ్లు ఆకర్షణగా నిలచాయి.

మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని, అర్హులందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు జయరాజ్, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలంలోని 49 కొత్తపల్లి మిట్టలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టేరి దేవరాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లోనూ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే వారిని వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని డిమాండ్‌చేశారు. రైల్వేశాఖ రాయితీ పునరుద్ధరించాలన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత బీమాసౌకర్యాన్ని జర్నలిస్టు కుటుంబాలకు కల్పించాలని కోరారు. చిత్తూరు మార్చి మొదటివారంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా జయ చంద్ర పాల్గొన్నారు.

పాత సంఘమిత్రలను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి- రొంపిచర్ల : పాత సంఘమిత్రలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జెడ్‌పిటిసి రెడ్డిశ్వర్‌రెడ్డి రొంపిచర్ల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సంఘ మిత్రల తొలగింపు పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్ పి టి సి రెడ్డిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రొంపిచర్ల మండ లంలో 14 మంది సంఘమిత్రలను ఉద్దేశపూర్వకంగా తొలగిం చారన్నారు. సంఘమిత్రలు ఎలాంటి తప్పు చేయకుండానే విధుల నుంచి తొలగించడం సబబు కాదన్నారు. తొలగింపునకు గురైన సంఘమిత్రలు హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు వీరిని విధుల్లోకి చేర్చుకోవాలని ఆదేశిందని, హైకోర్టు ఆర్డర్స్ ఇచ్చిన వారిని ఎందుకు విధుల్లోకి చేర్చుకోవడం లేదని ఏపీఎం హరిని ప్రశ్నించారు. పాత సంఘమిత్ర లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఏపీఎం హరి, ఏపీఓ బాల సుబ్రమణ్యం, సంఘమిత్రలు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం : వెదురుకుప్పం మండలం నక్కలాంపల్లి అటవీ ప్రాంతాల్లోని నాటు సారా స్థావరాలపై వెదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య. తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో శుక్రవారం 11 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, 300 లీటర్ల ఊట ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్టా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టండి: ఎంపీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు పార్లమెంట నియోజకవర్గ పరి ధి లో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో రహదారులు నెత్తురోడుతున్నాయనిచ, వాటి నివారణకు చర్యలు చేపట్టాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేప ట్టాలని ఆయన సూచించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ శుక్రవారం ఢిల్లీలో స్పందించారు.

వ్యాధులపై సర్వే

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: వైద్యాధికారి అధ్యక్షతన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నేషనల్ హెల్త్ రీసెర్చ్ ప్రాజెక్టు ద్వారా ప్రజా ఆరోగ్యం అభివృద్ధి, వ్యాధులు నియంత్రణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం చిత్తూరు చిలపల్లె సీఎం సి రీసెర్చ్ టీం రాండమ్ సామాజిక సర్వే బైరెడ్డిపల్లిలో శుక్రవారం చేపట్టారు.